ప్రభాత
తెలుగు దినపత్రిక
జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
JAYABHERIDAILY.COM
23-10-2024
బుధవారం
మల్కాజిగిరి
సంపుటి : 02 | సంచిక : 48 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి



2 లో

# ఎన్ఐసీకి ధరణి నిర్వహణ బాధ్యత

గత ప్రభుత్వం తీసువచ్చిన ధరణి పోర్టల్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి సర్కార్ చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యతలను ఎన్ఐసీకి అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు ధరణి బాధ్యతలు నిర్వహిస్తున్న టెరాసిస్ ప్రైవేటు సంస్థను కాదని, కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన నేషనల్ ఇన్‌ఫర్మేటిక్ సెంటర్ కి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. ఈ మేరకు ఎన్ఐసీతో కీలక ఒప్పందం చేసుకున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది.




## కొత్త పథకానికి శ్రీకారం

2 లో

ఏపీలో మరో సంక్షేమ పథకం అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మహిళలకు ముఖ్యమంత్రి చంద్రబాబు దీపావళి కానుకను అందించనున్నారు. ఎన్నికల హామీల్లో భాగంగా సూపర్ 6లో భాగమైన ఉచిత సిలిండర్ల పథకానికి సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు.

దీపావళి కానుకగా ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకానికి శ్రీకారం చుట్టనున్నారు. దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తామని ప్రకటించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ నెల 31వ తేదీ నుంచి ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తామని ప్రకటించారు. ఏడాదికి రూ.2,684 కోట్లతో ఖర్చుతో ఉచిత సిలిండర్ల పథకానికి సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు. మహిళా సంక్షేమానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని... దీపం పథకం గొప్ప ముందడుగు అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఈ నెల 24 నుంచి బుకింగ్ చేసుకునే ఏర్పాట్లు చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. సిలిండర్ తీసుకున్న 2 రోజుల్లో వారి బ్యాంకు ఖాతాల్లో గ్యాస్ సబ్సిడీ చేయాలని సీఎం సూచించారు. దీపం పథకం ఈ దీపావళి పండుగతో ఇళ్లల్లో వెలుగులు తెస్తుందన్నారు. దీపం పథకం అమలు, విధివిధానాలపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఆర్థిక సమస్యలు ఉన్నా.. పేదలకు మేలు చేసే సంక్షేమ పథకాలు విషయంలో ప్రభుత్వం ముందడుగు వేస్తుందన్నారు. ఈ నెల 31 తేదీన దీపావళి పథకం ప్రారంభించాలని సీఎం నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో అర్హులైన మహిళలందరికీ పారదర్శక విధానంలో ఈ ఉచిత గ్యాస్ సిలిండర్లు

...మిగతాది 2 లో



# మీకూ, మీ కాంగ్రెస్ పార్టీకో దండం

**అనుచరుడి హత్య నేపథ్యంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు..**

✍ జయభేరి, కరీంనగర్, అక్టోబరు 22:

జగిత్యాల జిల్లా జాబితాపూర్‌లో కాంగ్రెస్ నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అనుచరుడు గంగారెడ్డిని దారుణంగా హత్య చేశారు. కారుతో వెనుక నుంచి ఢీ కొట్టి, సంతోష్‌అనే వ్యక్తి కత్తితో దాడి చేశారు. రక్తం మడుగులో ఉన్న గంగారెడ్డి ఆసుపత్రికి తరలించేలోపే చనిపోయాడు. పాతకక్షలతోనే హత్య చేసినట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పలుమార్లు

...మిగతాది 2 లో



# ఫస్ట్ నుంచి కరెంట్ షాక్

**తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పదేళ్ల తర్వాత మళ్లీ అధికారంలోకి వచ్చింది. పదేళ్ల బీఆర్ఎస్ పాలనపై ప్రజలు విసిగిపోయి ఉండడం, టీపీసీసీ చీఫ్‌గా తెలంగాణ ప్రజలకు రేవంత్‌రెడ్డి అనేక హామీలతోపాటు, ఆరు గ్యారంటీ హామీలు ఇచ్చాడు. దీంతో ఓటర్లు కాంగ్రెస్‌కు అధికారం అప్పగించారు.**

✍ జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 22:

పదినెలల కాలంలో కొన్ని హామీలు అమలు చేశారు. ముఖ్యంగా రూ.2 లక్షల రుణమాఫీ అమలవుతోంది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలవుతోంది. రూ.500లకే సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు చేస్తోంది. అయితే సబ్సిడీల భారం పెరగడంతో ప్రభుత్వ ఆదాయం తగ్గింది. ఈ నేపథ్యంలో ఆదాయం పెంపుపై దృష్టిసారించింది. ప్రధానంగా విద్యుత్ సంస్థలపై భారం పడుతోంది. ఈ నేపథ్యంలో చార్జీల పెంపునకు అనుమతి ఇవ్వాలని ఈఆర్సీ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది.

...మిగతాది 2 లో



2 లో

# మూసీ ఆందోళనలు... ప్లాన్ చేస్తున్న ప్రతిపక్షాలు

గ్రేటర్ రాజకీయాల్ని మూసీ నది అంశం అట్టుడికిస్తుంది. లోక్‌సభ ఎన్నికల్లో ఖాతా తెరవలేకపోయిన బీఆర్ఎస్ గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ ఎన్నికల్లో సత్తా చాటుకోవడానికి మూసీ అంశాన్ని ప్రధానాస్త్రంగా మార్చుకున్నట్లు కనిపిస్తుంది . మరోవైపు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ సైతం అదే అంశంపై రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలకు దిగుతుంది.




# సర్టిఫికెట్ల కష్టాలకు టాటా.. వాట్సప్‌లో ఇస్తుంది మెటా

- మెటా(వాట్సప్)ని ఒప్పించిన ఐటీ, ఆర్టీజీ మంత్రి లోకేష్
- సర్టిఫికెట్ల జారీ, బిల్లుల చెల్లింపు, ఈ గవర్నెన్స్ సేవలు అందించనున్న మెటా

✍ జయభేరి, న్యూఢిల్లీ అక్టోబర్ 22:

క్యాస్ట్ సర్టిఫికెట్ కావాలంటే మూడు గవర్నమెంట్ ఆఫీసులు, నలుగురు వరకూ వివిధ హోదాల అధికారులు, సిబ్బంది చుట్టూ ఓ వారం రోజులు తిరగాల్సిందే. కరెంటు, నల్లా, ఇంటి పన్ను, ఇతరత్రా బిల్లులు చెల్లించాలంటే సంబంధిత కార్యాలయాల్లో ఇప్పటికీ ఎడతెగని క్యూలలో నిరీక్షణ తప్పదు.

...మిగతాది 2 లో



2 లో

# నారాయణ కాలేజీలో విద్యార్థిని ఆత్మహత్య

**ఈ ఘటనపై ప్రభుత్వం సీరియస్ గా ఉందన్న నేరెళ్ల శారద**

బాచుపల్లి నారాయణ కాలేజీలో ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య కలకలం రేపుతోంది. ఈ ఘటనపై ప్రభుత్వం సీరియస్ గా ఉందని తెలంగాణ మహిళా కమిషన్ ఛైర్మన్ నేరెళ్ల శారద అన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# నీతా అంబానీ వాడే వాటర్ బాటిల్ విలువ రూ. 49 లక్షలు

రిలయన్స్ అధినేత ముకేశ్ భార్య నీతా అంబానీ తాగే వాటర్ బాటిల్ విలువ అక్షరాలా రూ.49 లక్షలు. నీతా అంబానీ, ప్రముఖ పారిశ్రామికవేత్త ముఖేష్‌అంబానీ భార్యగా, భారతదేశంలో అత్యంత ప్రభావవంతమైన మహిళలలో ఒకరిగా పేరుగాంచారు. రిలయన్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు మరియు ఛైర్‌పర్సన్‌గా ఆమె సేవలందిస్తున్నారు. ఆమె సామాజిక సేవా కార్యక్రమాల్లో కీలకంగా పాల్గొంటూ, ఆరోగ్యం, విద్య, గ్రామీణ అభివృద్ధి, మరియు క్రీడా రంగాల్లో పెద్ద ఎత్తున కృషి చేస్తుంటారు. 1963లో ముంబైలో జన్మించిన ఈమె, 1985లో ముకేశ్ అంబానీ ని వివాహం చేసుకుంది. వీరికి ముగ్గురు పిల్లలు ఆకాష్, ఈషా, ఆనంత్. ప్రపంచ కుబేరుడిగా పేరు తెచ్చుకున్న ముకేశ్ అంబానీ.భార్య అయ్యి ఉండి, అందరిలా ఉంటె ఏముంటుంది..అందుకే అన్నింట్లోనూ ఆమె ప్రత్యేకమని నిత్యం చెప్పకనే చెపుతుంది. తాజాగా ఆమె నీళ్లు తాగేందుకు 24 క్యారట్ల బంగారు సీసాను వాడతారని వారి సన్నిహిత వర్గాలు చెపుతున్నారు. ఆ వివరాల ప్రకారం.. డిజైనర్ ఫెర్నాండో అల్టమిరానో రూపొందించిన ఆ బాటిల్ విలువ రూ.49 లక్షల వరకూ ఉంటుంది. అందులో తాగే నీటిని ఫ్రాన్స్, ఫిజీ, ఐస్లాండ్ దేశాల్లో ప్రకృతిసిద్ధంగా లభించే నీటిని తెప్పించుకుంటారు. అందుకే దానికి అంత ఖరీదు.



# నాచారంలో ట్రాఫిక్ సమస్యలకు తొందరలోనే మోక్షం

■ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

జయభేరి, ఉప్పల్ :



నాచారం ప్రధాన రహదారి పై విపరీతమైనటువంటి ట్రాఫిక్ వల్ల నిత్యం వాహనదారులు చాలా ఇబ్బందులు పడుతూ సమయానికి గమ్యస్థానాలకు చేరడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారని నాచారం డివిజన్ కార్పొరేటర్,ఎమ్మెల్యే,జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకు రావడంతో.. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, స్థానిక పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ రుధ్వీర్ కుమార్, కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్, కాప్రా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేందర్ ఇతర అధికారులతో కలిసి నాచారంలో ట్రాఫిక్ సమయంలో పర్యటించి స్థానిక సమస్యలను జోనల్ కమిషనర్ కు వివరించడం జరిగింది. నాచారంలో స్కూళ్లకు సంబంధించిన సుమారు 200 బస్సులు, గ్యాస్ లారీలు, పెట్రోల్ ట్యాంకర్లు ఇవి కాకుండా స్కూల్ వ్యాన్లు తదితర వాహనాల వల్ల చాలా ట్రాఫిక్ పెరిగింది. దీనికి తోడు హబ్సిగూడ జంక్షన్ వద్ద నాచారం నుండి ఉప్పల్ పోవడానికి FREE LEFT లేకపోవడంతో ఉప్పల్ కు వెళ్లే వాళ్ళు కూడా తార్నాక వెళ్లే వాళ్లతో పాటు వేచి ఉండాల్సిన పరిస్థితి ఉంటుంది. దీనివల్ల నాచారం నుండి తార్నాక కానీ ఉప్పల్ కానీ వెళ్లే వాళ్ళు కనీసం 12 నిమిషాలు ఆగితే కానీ సిగ్నల్ దాటే పరిస్థితి లేదు. ఈ సమస్య పరిష్కరించడానికి నాచారం నుండి ఉప్పల్ వెళ్లే కార్నర్ బిల్డింగ్ ఒకటి ల్యాండ్ అక్వైర్ చేయాలని జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరడం జరిగింది. అలాగే రాఘవేంద్ర నగర్ శ్రీ రాఘవేంద్ర నగర్, న్యూ రాఘవేంద్ర నగర్, సాయి నగర్, అన్నపూర్ణ కాలనీ, ఇందిరానగర్, రైతు బజార్ ఇవి కాకుండా జాన్సన్ గ్రామర్ స్కూల్ సెయింట్ పీటర్ స్కూల్ డెక్కన్ గ్లోబల్ స్కూల్ లకు వెళ్లే వాళ్లు మహంకాళి అమ్మవారి గుడి వద్ద ఒక యూటర్న్ ఉన్నది ఇది దాటితే ESI హాస్పిటల్ వద్ద ఇంకొక యూటర్న్ ఉన్నది పైన తెలిపిన కాలనీ వాళ్లు వారి ఇంటికి పోవాలంటే 1.3 కిలోమీటర్లు తిరిగి రావాల్సి వస్తుంది. ఈ 1.3 కిలోమీటర్ తిరిగి వచ్చే బదులుగా అమ్మవారి గుడి నుంచి రాంగ్ సైడ్ లో కాలనీలోకి వెళ్తున్నారు దీనితో అనేక ప్రమాదాలు జరుగుతా ఉన్నాయి. ఈ సమస్య పరిష్కరించడానికి వైజయంతి టాకీస్ కంటే ముందే ఒక యూటర్న్ ఓపెన్ చేస్తే సమస్య పరిష్కారం అవుతుంది అని సూచించడం జరిగింది. అధికారులు, ప్రజాప్రతినిధుల సూచనల మేరకు చర్యలు తీసుకుంటామని జోనల్ కమిషనర్ హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రేటర్ బారసా నాయకులు సాయి జన్ శేకర్, మేకల ముత్యం రెడ్డి, విట్టల్ యాదవ్, కట్ట బుచ్చన్న గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, కిరణ్ కుమార్, చంద్రశేఖర్ బాల్రెడ్డి, లడ్డు, శివ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.




## నూతన కమిటీ సభ్యులకు ఘనంగా సన్మానం

జయభేరి, మేడిపల్లి :

నూతనంగా ఎన్నికైన ఎన్ఐఎన్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు మేకల శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నంగునూరి నాగరాజు, కోశాధికారి ఎలుగు సురేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు విశ్వం గుప్తా కాలనీ పెద్దలు చామ కూర తిరుపతి రెడ్డి, బీష్మా చారి, బ్యాంక్ మల్లయ్య, నల్లమాస మధు గౌడ్, మాణిక్ ప్రభు, పబ్బు సత్యనారాయణ, సతీష్, భిక్షమయ్య గౌడ్, బాల్ రెడ్డి, గుండు శ్రీహరి, షైక్ ముస్తాఖ్, సరవన్ శర్మ, రామకృష్ణ, శ్రీను, కార్పొరేటర్ పోగుల నర్సింహారెడ్డి, కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ ఆధ్వర్యంలో టిపిసిసి ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జి తోటకూర వజ్రేశ్ యాదవ్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ నీ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారు నూతనంగా ఏర్పడిన కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించడం జరిగింది. కాలనీ అభివృద్ధికి అన్ని రకాలుగా నిధులు కేటాయించి అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

## బీటీ రోడ్డు పనులు పరిశీలన

■ చైర్మన్ బోయాపల్లి కొండల్ రెడ్డి



జయభేరి, ఘట్కేసర్ :

పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ ఎన్టీపీసీ రోడ్డు అభివృద్ధి పనులకు పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ బోయాపల్లి కొండల్ రెడ్డి. మంగళవారం పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ ఎన్టీపీసీ రోడ్డు బీటీ రోడ్డు అంచనా వ్యయం దాదాపు 30 లక్షలతో నిర్మిస్తున్న బీటీ రోడ్డు అభివృద్ధి పనులకు పరిశీలించరు. ఈ కార్యక్రమంలో కొమ్మల ప్రశాంత్, వినోద్ రెడ్డి, అక్షయ్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతదేహాన్ని కాల్చడానికి యత్నం అడ్డుకున్న బంధువుల

జయభేరి, మేడ్చల్:

వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని బి ఎన్ రెడ్డి నగర్ హై రైస్ కన్స్ట్రక్షన్ లో దారుణం చోటుచేసుకుంది,చింతపల్లి కి చెందిన నరమోని జంగయ్య అనే ఎలక్ట్రిషన్ విద్యుత్ షాక్ తో మృతి చెందాడు,ఐతే వ్యక్తి చనిపోయిన కనీస సమాచారం తల్లితండ్రులకు భార్యకి అందించకుండా వ్యక్తిని పెట్రోల్ పోసి కాల్చడానికి ఒక కార్ లో నుండి మరో కార్ లోకి పెట్రోల్ బాటిల్స్ తో తీసుకెళ్తుండగా వచ్చి అడ్డుకున్నమని ఆరోపిస్తున్నారు బాధిత బందువులు ,తమకి తెలిసిన వ్యక్తి చెప్పటం తో ఇక్కడకి చేరుకుంటుండగా ఇదంతా జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు,బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు మృతుని బంధువులు

## పట్టుబడిన వాహనాల వేలం

■ దేవరకొండ ఎక్సైజ్ సీఐ ఎస్. శ్రీనివాసులు



జయభేరి, దేవరకొండ :

దేవరకొండ ప్రజలకు ఎక్సైజ్ శాఖ అధికారులు మంగళవారం శుభవార్త తెలిపారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో పట్టుబడిన ద్విచక్రా, నాలుగు చక్రాల వాహనాలు, ఈనెల 24వ తేదీన వేలం వేయడం జరుగుతుందని, ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎస్.శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నల్గొండ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపర్డెంట్ ఆధ్వర్యంలో ఈ వేలం పాటను నిర్వహించబడుతుందని, ఆసక్తి గలవారు ప్రభుత్వం ద్వారా నిర్దేశించబడిన ధరావత్తు సొమ్మును చెల్లించి వేలంపాటలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనమునకు పదివేల రూపాయలు, నాలుగు చక్రాల వాహనాలకు 30,000 రూపాయలు 24వ తేదీ ఉదయం 10 గంటల లోపు డిపాజిట్ చేసి తమ పేరు నమోదు చేసుకోవాలని అన్నారు . వేలం పాటలో వాహనం దక్కని వారి డిపాజిట్ తిరిగి చెల్లించబడుతుందని,మరిన్ని వివరాలకు పోలీస్ స్టేషన్ సంప్రదించాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎస్.శ్రీనివాస్ తెలిపారు.

## Change of name

I, PENDEM MOHAN AKHILESH, s/o PENDEM MOHAN , R/o 4.20.21978/50/1, Plot No.50, Sri Sharada Nilayam, High court colomy, Lake view Enclave, Near Kalayan puri Community Hall, Kalyanpuri, uppal (V&m), medchal malkajgiri (D), TS hereby inform that my daughter **PENDEM SHLOKANVITHA** have appeared and **passed 10th class in the year 2024** from Jonson Grammar school, ICSE Hyd, for the indian school Certificate Exams, Newdelhi issued Certificate on 06/05/2024 while issuing pass certificate and statement of marks wife name was wrongly mentioned as **LATHA PENDEM** instead of **PENDEM LATHA AKHILESH**. So Correct the name in pass certificate and statement of marks.

# మల్లన్న సాగర్ భూ నిర్వాసితులకు 6 కు 12 లక్షలు ఇవ్వు రేవంత్

■ మాజి ఎఫ్డిసి వంటేరు ప్రతాప్ రెడ్డి డిమాండ్

■ ఎన్నికలలో ఇచ్చిన హామీ ఇప్పటివరకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ప్యాకేజీ ఇవ్వు రేవంత్

జయభేరి, గజ్వేల్, అక్టోబర్ 22 :



సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. హైదరాబాదులోని ఎఫ్టిఎల్ పేరు చెప్పి, బఫర్ జోన్, చెప్పి, మరియు అదే విధంగా మూసీ నదిలో పేద ప్రజల ఇండ్లను నిర్ధాక్షణంగా 45 సంవత్సరాలుగా నివాసముంటున్న ప్రజలకు హైడ్రా పేరుతో నిర్ధాక్షంగా పేదల ఇండ్లను రేవంత్ రెడ్డి సర్కార్ కూలుస్తుందని వంటేరు ప్రతాప్ రెడ్డి మండిపడ్డారు. హైదరాబాదులో హైడ్రా పేరుతో ఇండ్లు కులుస్తున్న బాధితుల కోసం సాగర్ లో ప్యాకేజీలను నష్టపరిహారాలను, కట్టించిన ఇండ్లను, ప్లాట్లను హైడ్రా బాధితులకు ఇవ్వాలని గజ్వేల్ లో విలేకరుల సమావేశంలో హరీష్ రావు చెప్పడం జరిగిందన్నారు.

నష్టపరిహారం చెల్లించకుండానే హైదరాబాద్లో నిర్ధాక్షణంగా ఇండ్లను కూల్చడం ఏమిటని వారు ప్రశ్నించారు.మల్లన్న సాగర్ భూ నిర్వాసితుల కోసం గతంలోని కేసీఆర్ ప్రభుత్వం ఒక కుటుంబంలో నలుగురు అన్నదమ్ములు ఉన్న, అక్క చెల్లెల్లు ఉన్న , 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి 250 గజాల పాటు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి నిర్వాసితులకు అప్పగించడం జరిగిందన్నారు, అంతేకాకుండా 7 లక్షల రూపాయలు ప్యాకేజీ కింద ఇవ్వడం జరిగిందన్నారు, అదనపు ఖర్చుల కోసం 50 వేల రూపాయలు కూడా ఇవ్వడం జరిగిందన్నారు, ఎవరైతే సొంతంగా ఇల్లు నిర్మించుకుంటారో వారికి ప్లాటు స్థలం కేటాయించి 5 లక్షల నాలుగు వేల రూపాయలను ఇవ్వడం జరిగిందన్నారు.

మొత్తంగా చూస్తే ఒక్కరికి 250 గజాల ప్లాటుతో పాటు 12 లక్షల 54 వేల రూపాయలను గతంలోని కేసీఆర్ ప్రభుత్వం నిర్వహితులకు ఇవ్వడం జరిగిందన్నారు. అంతేకాకుండా భూములు కోల్పోయిన వారికి 2013 చట్టం ప్రకారం ఆస్తుల విలువలను కూడా అప్పటి కేసీఆర్ ప్రభుత్వం నిర్వాసితులకు ఇవ్వడం జరిగిందన్నారు, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ప్యాకేజీలను, ప్లాట్లను, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను, ఇచ్చిన తర్వాతనే నిర్వాసితులను ఖాళీ చేయించడం జరిగిందని వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు గజ్వేల్ పట్టణంలో అధునాతనమైన అన్ని వసతులతో కూడిన ఆరెండర్ కాలనీని నిర్మాణం చేసిన ఘనత గతంలోని కెసిఆర్ ప్రభుత్వానిది అని వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు ఇప్పుడున్న ముఖ్యమంత్రి గతంలో తెలుగుదేశం పార్టీలో ఉన్నప్పుడు వంటేరు ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో ఏటిగడ్డ కిష్టాపూర్ లో ఏర్పాటుచేసిన నిరాహార దీక్షలో పాల్గొని ఎప్పుడు ప్రభుత్వంలోకి వచ్చిన ఆరు లక్షలకు 12 లక్షల రూపాయలు ఇస్తామని దీక్ష సాక్షిగా రేవంత్ రెడ్డి నిర్వాసితులకు అప్పుడు చెప్పారని వంటేరు ప్రతాప్ రెడ్డి రేవంత్ రెడ్డిని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, గజ్వేల్ మండల పార్టీ అధ్యక్షుడు బండే మధు, గజ్వేల్ మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు ఉప్పల మెట్టయ్య, నాయకులు మల్లేశం, అహ్మద్, కరీం, జోడు ప్రకాష్, డాకని బిక్షపతి, కనకరాజు, నరేష్ తదితరులు ఉన్నారు

# రెవిన్యూ రికార్డుల్లో... బతికుండగానే చంపేశారు

■ పురుగుల మందు డబ్బాతో కుటుంబంతో సహా దర్శనమిచ్చిన బాధితుడు

జయభేరి, గజ్వేల్ వర్గల్, అక్టోబర్ 22 :



తాను బతికుండగానే చనిపోయినట్టు రికార్డులు సృష్టించి తన 36 గుంటల వ్యవసాయ పొలాన్ని ఇతరులపై నమోదు చేశారని ఆరోపిస్తూ మంగళవారం ఓ రైతు పురుగుల మందు డబ్బాతో హల్ చల్ చేశాడు. అనంతరం తన కుటుంబ సభ్యులతో కలిసి ఆందోళనకు దిగగా, ఈ సంఘటన సిద్దిపేట జిల్లా వర్గల్ మండల తాసిల్దార్ కార్యాలయంలో చోటుచేసుకుంది. వర్గల్ మండలం వేలూరు గ్రామానికి చెందిన పోచయ్య అనే రైతు చనిపోయినట్టుగా భావించి ఆయన భూమిని అదే గ్రామానికి చెందిన ఉప్పరి రామస్వామి పేరిట రికార్డుల్లో నమోదు చేసి ధరణి పాస్ బుక్ అందజేశారు. తన పేరుపై ఉన్న భూమిని రెవెన్యూ అధికారులు తనపై కక్షతో మార్చారని బాధితుడు పోచయ్య వాపోయాడు. ఈ ఈ విషయమై కలెక్టర్, తాసిల్దార్ కార్యాలయాల చుట్టూ తిరిగినప్పటికీ ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో కుటుంబ సభ్యులతో కలిసి పురుగుల మందు సేవించి చనిపోదామని అనుకున్నట్లు బాధితుడు స్పష్టం చేశాడు. కాగా తన పొలంలో తానే కబ్జాలో ఉన్నప్పటికీ న్యాయం జరగడం లేదని, అధికారులు సర్వే కూడా చేసినట్లు వాపోయాడు. గత నాలుగు ఏండ్లుగా రెవెన్యూ అధికారులు తనను ఇబ్బందులకు గురిచేస్తుండడంతో చనిపోవాలని నిర్ణయించుకొని పురుగుల మందు డబ్బాతో వచ్చినట్లు చెప్పాడు. ఈ విషయం తెలుసుకున్న తహసిల్దార్ బాలరాజ్ అక్కడికి చేరుకొని రికార్డులను సరి చేయడంతో పాటు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు.



## నాచారం గుట్ట సమీపంలో.. అసాంఘిక కార్యక్రమాలకు తావు లేదు

■ గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి



జయభేరి, గజ్వేల్ వర్గల్, అక్టోబర్ 22:

గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో గజ్వేల్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి మరియు గౌరారం సబ్ ఇన్స్పెక్టర్స్ కరుణాకర్ రెడ్డి మరియు సర్కిల్ సబ్ ఇన్స్పెక్టర్ మరియు స్టాఫ్ నాచారం గుట్ట పరిదిల కమ్యూనిటీ కనెక్ట్ లో భాగంగా కార్డెన్ అండ్ సెర్చ్ చేయడం జరిగింది. ఇందులో బాగంగా కిరాణా షాపులు, సత్రాలు, ఇండ్లల సోదలు చేశారు. అలాగే లాడ్జీలలో మరియు లిక్కర్ షాపు దగ్గర సోదలు నిర్వహించారు. ఎటువంటి పత్రాలు లేకుండా ఉన్న 25 మోటారు సైకిళ్ళు మరియు ఒక్క కారు ని సీజ్ చేశారు. గజ్వేల్ ఎసిపి మాట్లాడుతు నాచారం గుట్ట పరిధిల ఏటువంటి అసాంఘిక కార్యకాములకు తావు లేదని, కిరాయికి గదులు ఇచ్చే ఇంటి ఓనర్లు వారి ఇంటికి కిరాయి వచ్చేవారి "దృవ పత్రాలు పరిశీలించి మాత్రమే కిరాయికి ఇవ్వాలని. భక్తులకు ఎటువంటి ఇబ్బదులు కలగకుండా చూసుక్కోవాలని తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించిన ఎమ్మెల్యే మల్లారెడ్డి

■ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచన



జయభేరి, అక్టోబర్ 22:

ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల పాలిట వరం లాంటిదని మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. ముదుచింతలపల్లి మండలం ఉద్దమర్రి గ్రామానికి చెందిన రాజిని అనారోగ్యంతో బాధపడుతు ఆస్పత్రిలో చికిత్స పొందారు. అయితే ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి కి దరఖాస్తు చేసుకోగా 42 వేల రూపాయలు మంజూరు అయ్యాయి. అయితే ఈ చెక్కును ఎమ్మెల్యే మల్లారెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు అందచేశారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వ పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకుడు ముక్కెర్ల సంజీవ్ యాదవ్, మండల బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, శామీర్ పేట మండల నాయకులు వంగ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పరవాడలో పట్రేగుతున్న గెడ్డ వాగులా కబ్జాలు

- పట్టించుకోని రెవిన్యూశాఖ అధికార యంత్రాంగం



**జయభేరి, పరవాడ:**
మండల కేంద్రం అయ్యిన పరవాడలో రోజు రోజు కి గెడ్డ వాగులు అక్రమాలు పెరుగుతేనే ఉన్నాయి.దీని పై రెవిన్యూశాఖ అధికారులు పట్టించుకోకపోవడం చాలా ప్రశ్నలకు తావుని ఇస్తుంది. పరవాడ తాసిల్దార్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న విశ్వ నేత్ర లేఔట్ లో భూ కబ్జాలకు అంతే లేకుండా పోతుంది. ఈ లేఔట్ లో గెడ్డలు, వాగులు దురాక్రమణ చేసి ప్రహరీలు నిర్మించి రవిస్ అనే కంపెనీకి లీజుకి ఇచ్చారు. ఇప్పుడు అదే కబ్జాదారుడు ప్రస్తుత కూటమి ప్రభుత్వం లో సన్నిహితులు ద్వారా అధిష్టానం అండదండలతో ఒక అడుగు ముందుకేసి ఓపెన్ ప్లేస్ని సైతం అమ్మేసి నిర్మాణాలు చేసేస్తున్నాడు.దీని పై గ్రామంలో ఎవ్వరూ కూడా వ్యతిరేకించక పోవడం, కనీసం ఖండిచకపోవడం అనేది ఆలోచించదగ్గ విషయం. అలాగే ఇదే కబ్జాదారుడు ప్రస్తుత లేఅవుట్ నిర్మాణంలో క్రితంలో మిగిలిన ముగ్గురు పార్ట్నర్స్ ను కూడా ముంచేశాడు. పరవాడలో ఎక్కడ ఖాళీ కనిపిస్తే అక్కడ తిష్ట వేసి తనదే అంటూ పాత డాక్యుమెంట్లతో గతంలో వైసిపి అధికారాన్ని అడ్డుపెట్టుకొని రెవిన్యూని బురిడీ కొట్టించాడు. ఇప్పుడు ఇలాంటి కబ్జాలు పై లంకెలపాలెంకు చెందిన ఆర్టీఐ కార్యకర్త సీసీఎల్ఏ కు, జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడంతో పరవాడ భరిణికం, దేశపాత్రునిపాలెం, పీఎస్ బోనంగి, ఈదులుపాక బోనంగి, వెన్నెలపాలెం గ్రామాల్లో కబ్జాదారుడు పాల్పడిన భూకబ్జాలు, హుదూద్ లో సంపాదించిన అక్రమ ఆస్తులపై దర్యాప్తును కోరారు. కోర్టు తీర్పులు సైతం వక్రీకరించి గొర్లివానిపాలెం లో కొట్టేసిన భూమిపై సైతం ఫిర్యాదు చేశారు. మరి ఈ ఫిర్యాదులు తో రాబోయే రోజుల్లో పరవాడలో జరిగిన,జరుగుతున్న భూ కబ్జాలు పై నిజాలు భయటికి వస్తాయో రోవో చూడాలని గ్రామంలో విమర్శకులు వేచిస్తున్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు పి ఆర్ టీ యు టీఎస్ కసరత్తు



**జయభేరి, దేవరకొండ :**
దేవరకొండ మండల పరిధిలోపి ఆర్ టి యు టీఎస్ అధ్యక్షుడు కొర్ర లోక్యనాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు కసరత్తు మొదలుపెట్టారు. ఈ సందర్భంగా మంగళవారం ముదిగొండ, పడమటి పల్లి ఇదంపల్లి పాఠశాలలో ఎమ్మెల్సీ ఓటర్ నమోదు పై అవగాహన కల్పించారు. విధులలో చేరిన నూతన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ప్రతి ఒక్కరు రాబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కి ఓటర్లు నమోదు చేసి ఉంచాలని కోరారు. నూతనంగా వచ్చిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సర్వీస్ సలహాలు, సూచనలు చేశారు.గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న వారు సైతం మళ్లీ ఓటరుగా నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ కార్యక్రమంలో ఇద్దంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాళ్ళ గోవర్ధన్, మండల ప్రధాన కార్యదర్శి దారం దామోదర్, నారాయణసింగ్, టాక్రు నాయక్, అశోక్ , అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సోదరులకు ఆర్డీవో సూచనలు



**జయభేరి, దేవరకొండ :**
దేవరకొండ డివిజన్ పరిధిలోని రైతులకు దేవరకొండ ఆర్డిఓ శ్రీరాములు మంగళవారం ఓ ప్రకటన పలు సలహాలు సూచనలు అందజేశారు. డివిజన్ పరిధిలోని పంటలను సకాలంలో విక్రయం కోసం పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయబడినట్లు తెలిపారు. మీ మీ మండలాలలో పత్తి కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. చింతపల్లి మండలంలో 4 కేంద్రాలు,పీఏపల్లి మండలంలో 3 కేంద్రాలు,కొండమల్లేపల్లి మండలంలో 1 కేంద్రం,గుండ్లపల్లి మండలంలో 1 కేంద్రం,గుర్రంపోడు మండలంలో 1 కేంద్రం, అందుబాటులో ఉన్నాయని అన్నారు. కాబట్టి డివిజన్ పరిధిలోని ప్రతి ఒక్క రైతు తమ పత్తి పంటను ఈ కొనుగోలు కేంద్రాలలో విక్రయించి, న్యాయమైన మరియు గిట్టుబాటు ధరల ప్రయోజనాన్ని పొందాలని అన్నారు.


## మాజీ సర్పంచ్ కి సేవారత్న అవార్డు




**జయభేరి, పెద్ద అడిశర్లపల్లి :**
పెద్ద అడిశర్లపల్లి మండలం పెద్దగట్టు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దేపావత్ నరేందర్ కు మహాత్మాగాంధి శాంతి పురస్కారం సేవారత్న అవార్డు లభించింది. తెలంగాణ సరస్వత పరిషత్ ఆడిటోరియం హైదరాబాద్ తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ వారు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామ పంచాయతీల్లో సర్వే నిర్వహించింది. ఈ సందర్భంగా అవార్డు పొందిన మాజీ సర్పంచ్ నరేందర్ మాట్లాడుతూ.. సర్పంచ్ గా ఐదు సంవత్సరాల కాలంలో చేసిన సేవలు,అభివృద్ధి కార్యక్రమాలను గుర్తించి ఈ అవార్డు లభించిందని, ఈ అవార్డు పొందడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని అన్నారు. ముఖ్య అతిదులుగా శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, ఏమ్మెల్సీ బొగ్గురపు దయానంద్, రిటైర్డ్ హైకోర్టు జడ్జి చంద్రకుమార్, బి సి కమిషన్ చైర్మన్ నిరంజన్, సుప్రీం కోర్టు అడ్వాకెట్ పాండు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ చైర్మెన్ కి నూతన బస్ రూట్ సర్వీస్ను ప్రతిపాదించిన ఎమ్మెల్యే పంచకర్ల



**జయభేరి, పరవాడ:**
పెందుర్తి నియోజకవర్గంలోని ప్రయాణికుల సౌకర్యార్థం సింహాచలం డిపో నుండి కాకినాడ, రాజమండ్రి మరియు విజయవాడ వెళ్ళుటకు వయా పెందుర్తి, సబ్బవరం, అనకాపల్లి మీదుగా ప్రత్యేక బస్ సర్వీసులు మంజూరు చేయవలసినదిగా ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ రావుని మంగళవారం విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ప్రతిపాదనలు సమర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంచకర్ల మాట్లాడుతూ కొత్త బస్ రూట్ సర్వీస్ వలన నియోజకవర్గంలో ప్రజలకి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది అని తెలియజేసారు.దీనికి ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ సానుకూలంగా స్పందించి ప్రతిపాదనలను పరిశీలస్తామని హామీ ఇచ్చారని తెలియజేసారు.

## ప్రపంచ తెలుగు కళా జాతరలో ప్రతిభను కనబరిచిన సాయిరాం

- అమేజింగ్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులో పేరు నమోదు



**జయభేరి, పరవాడ:**
పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం కన్వెన్షన్ హాలు నందు అక్టోబర్ 19,20 తేదీలలో శ్రీశ్రీ కళా వేదిక,అమేజింగ్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు వారు సంయుక్తనంగా నిర్వహించిన ప్రపంచ తెలుగు కళా జాతర కార్యక్రమంలో సంగీత సాహిత్యాలలో మంచి ప్రతిభను కనబరిచినందుకు అభినందిస్తూ తెలుగు సాహితీ కళారంగ చరిత్రలో 24 గంటల 24 నిమిషాలు నిర్విరామంగా నిర్వహించిన రికార్డుగా గుర్తించి అమేజింగ్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ ఇంటర్నేషనల్ మార్వెల్ బుక్ ఆఫ్ రికార్డ్, తానా బుక్ ఆఫ్ రికార్డులో ఎం.ఎస్. ఎస్.సాయిరాం పేరును నమోదు చేస్తున్నట్లుగా ధ్రువీకరిస్తూ శ్రీశ్రీ కళా వేదిక ఆధ్వర్యంలో కత్తిమండ ప్రతాప్ సి. ఐ. ఓ.,కార్యదర్శి డా. టి.పార్థసారథి, అంతర్జాతీయ సమన్వయకర్త కొల్లి రమావతి చేతులు మీదుగా జ్ఞాపిక ఇస్తూ సర్టిఫికెట్ తో ఘనంగా సత్కరించారు.సాయిరాం పరవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గా పని చేస్తున్నారు. గతంలో ఈయన తెలుగు భాషసంరక్షణ కోసం సామాజిక స్పృహ కలిగించే అనేక రచనలు చేయడం జరిగినది. ఈ సందర్భంగా డాక్టర్. హారిక, డాక్టర్ జయశ్రీ కరిష్మా ఆప్తాల్మిక్ ఆఫీసర్ వి వెంకట్రావు, పి. హెచ్.ఎన్. జానకిరామన్, సీనియర్ అసిస్టెంట్ ఆనంద్ కుమార్ సూపర్వైజర్స్ పి. వి.రత్నం, ఎం సతీష్, తదితరులు అభినందనలు తెలియజేశారు.

## అభిజిత్ లో అక్రమ లే అఫ్ ఎత్తివేయాలని సిఐటియు డిమాండ్




**జయభేరి, పరవాడ:**
పరవాడ మండల కేంద్రమైన పరవాడ సినిమా హాల్ జంక్షన్ వద్ద మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో అచ్చుతాపురం అభిజిత్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని అక్రమ లే అప్ ఎత్తివేయాలని కార్మిక చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పరవాడ ఎలమంచిలి మెయిన్ రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ అభిజిత్ యాజమాన్యం అక్రమ లే అప్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కార్మిక చట్టాలు అమలు చేయాలని వెయ్యి మంది కార్మికులను రోడ్డు పాలు చేయడం దుర్మార్గం అన్నారు. 1926 ట్రేడ్ యూనియన్ చట్టం ప్రకారంగా వెంటనే యూనియన్ రిజిస్ట్రేషన్ చేయాలని ఎస్సీ జెడ్ డెవలప్మెంట్ కమిషనర్ కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అభిజిత్ యాజమాన్యంవిధించిన అక్రమ లే ఆఫ్ పారిశ్రామిక వివాదాల చట్టం ప్రకారంగా చెల్లదన్నారు. వెంటనే కార్మికులందరినీ యధావిధిగా విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అక్రమ లే అప్ ప్రకటించి కార్మికులకి అభద్రత భావం కలిగించిన యాజమాన్యాన్ని అరెస్టు చేయాలని గని శెట్టి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గేదెల అప్పారావు, కన్నూరు నాయుడు, జి. శ్రీను, ఎం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రుషికొండ కరెంట్ కోసమే.. ఆస్తులు అమ్ముకోవాలా...

**జయభేరి, విశాఖపట్టణం :**
విశాఖపట్నం సమీపంలోని రుషికొండపై గత ప్రభుత్వం అద్భుతమైన భవనాలను నిర్మించింది. ఎన్నికల కోడ్ వచ్చే వరకు అక్కడ పనులు జరిగాయి. ఎన్నికల ఫలితాల తర్వాత ప్రభుత్వం మారింది. దీంతో అప్పటినుంచి అక్కడ పెండిగ్ పనులు జరగడం లేదు. కానీ.. కరెంట్ బిల్లు మాత్రం లక్షల్లో వస్తోంది.గత ప్రభుత్వం విశాఖ సమీపంలోని రుషికొండపై రూ.500 కోట్లతో భవనాలను నిర్మించింది. ఏ కార్యక్రమాల కోసం వాటిని వినియోగించడం లేదు. కొత్తగా నిర్మించిన ఐదు భవనాలు పర్యాటక అవసరాలకు ఉపయోగపడవని కూటమి నేతలు చెబుతున్నారు. ఒకవేళ ఈ భవనాలను దేనికైనా వినియోగిస్తే కేవలం విద్యుత్ బిల్లులే నెలకు రూ.25 లక్షల వరకు వస్తాయని అంచనా వేస్తున్నారు. ఇంకా ఇతర నిర్వహణ ఖర్చులు ఎక్కువగానే ఉంటాయని అంటున్నారు.గతేడాది నవంబర్ నుంచి రుషికొండలోని భవనాలకు కరెంట్ను వాడుతున్నారు. అప్పటి నుంచి నెలకు సగటున రూ.7 లక్షల కరెంట్ బిల్లు వస్తోంది. అప్పటి నుంచి బిల్లులు చెల్లించలేదు. దీంతో ఇప్పటి వరకు దాదాపు రూ.85 లక్షల బకాయిలు ఉన్నాయి. కేవలం రాత్రిపూట విద్యుద్దీపాలు వెలిగించినందుకే ఈ స్థాయిలో కరెంట్ బిల్లు వచ్చిందని చెబుతున్నారు. పూర్తిస్థాయిలో వినియోగిస్తే.. ఇంకా ఎక్కువ వచ్చే అవకాశం ఉంది.ఐదు బ్లాకుల భవనాలను మొత్తం 1,48,413 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించారు. చదరపు అడుగుకు సగటున రూ.30 వేలు ఖర్చు చేశారు. వీటిల్లో కొన్ని భవనాలకు మాత్రమే ఫర్నీచర్ సమకూర్చారు. అప్పటికే ఎన్నికలు వచ్చాయి. వైఎస్సార్సీపీ ఓడిపోవడంతో.. పెండింగ్ పనులు ఆగిపోయాయి. మిగిలిన ఫర్నీచర్ ఎప్పుడు సమకూరుస్తారో తెలియని పరిస్థితి నెలకొంది.10 నెలలుగా నిర్వహణ సరిగా లేకపోవడంతో దుమ్ము పట్టేశాయి. కొన్ని పరికరాలు తుప్పు పట్టాయి. సముద్రాన్ని ఆనుకొని ఉండడంతో.. ఉప్పునీటి గాలి ప్రభావం ఎక్కువగా ఉంటుందని అధికారులు చెబుతున్నారు.ఖాళీగా ఉంచేకంటే.. ఏదైనా సంస్థకు ఇచ్చినా ఆదాయం వస్తుందనే వాదన ఉంది. లేకపోతే.. ఈ భవనాల్లో వేసవి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించవచ్చని స్థానికులు చెబుతున్నారు. అప్పుడైనా నిర్వహణ సరిగా ఉండి.. ఫర్నీచర్ పాడైపోకుండా ఉంటుందని అంటున్నారు. అలా కూడా వీలు కాకపోతే.. పర్యాటకుల కోసం అయినా అందుబాటులోకి తీసుకురావాలని సూచిస్తున్నారు.

## హస్తం గూటికి మరో ఎమ్మెల్యే ?

**జయభేరి, మహబూబ్ నగర్, అక్టోబరు 22:**
అన్ని నియోజకవర్గాల్లో ఓ లెక్క అక్కడ ఓ లెక్క అన్నట్టు కొనసాగుతుంది అక్కడ పరిస్థితి. ఎక్కడైనా ఎమ్మెల్యేలు క్యాంప్ ఆఫీసులో కనిపిస్తారు కానీ ఆ ఎమ్మెల్యే నియోజకవర్గంలో క్యాంపు ఆఫీసు ఉన్న సంగతే మరిచిపోయినట్లు వ్యవహరిస్తున్నారు. క్యాంపు ఆఫీసులో కార్యకలాపాలు కలిసి రావన్న సెంటిమెంట్ లో ఆ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ను ఏకంగా పాడు పెట్టేస్తున్నారు. దీంతో ఆయన్ని కలవడానికి నియోజకవర్గ ప్రజలు సరిహద్దు దాటి పక్క రాష్ట్రం పోవాల్సి వస్తుందంట. నియోజక వర్గం కంటే నాకు ఇక్కడే కంఫర్ట్ అన్నట్లు వ్యవహరిస్తున్న ఆ గులాబీ పార్టీ ఎమ్మెల్యే ఎవరు?గద్వాల జిల్లాలోని అలంపూర్ ఎస్సీ రిజర్వ్డ్ నియోజక వర్గం నుంచి గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి విజయుడు గెలుపొందారు. అప్పటి వరకు కొనసాగిన సిట్టింగ్ ఎమ్మెల్యే అబ్రహంను కాదని ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి సూచించిన వ్యక్తికి గులాబీ బాస్ టికెట్ కేటాయించారు. వెంకట్రామిరెడ్డి అనుచరుడు, ఎలాంటి రాజకీయ అనుభవం లేని ఫీల్డ్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న విజయుడుకి టికెట్ ఇచ్చారు. వెంకట్రామిరెడ్డి అన్ని తానై వ్యవహరించి విజయుడిని గెలిపించుకున్నారు.ఇంత వరకు బాగానే ఉంది . గెలిచిన విజయుడు నియోజక వర్గంలోని అలంపూర్ క్యాంప్ ఆఫీస్ వైపు తొంగి కూడా చూడకపోవడంపై నియోజక వర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు. ఎమ్మెల్యే నివాసంతో పాటు , ప్రజలకు అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో గత కేసిఆర్ ప్రభుత్వంలో క్యాంపు ఆఫీస్ ల నిర్మాణం జరిగింది . అయితే క్యాంప్ ఆఫీస్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన గులాబీ పార్టీ ఎమ్మెల్యే విజయుడు మాత్రం పక్క రాష్ట్రమైన , కర్నూలు లోని ఎమ్మెల్సి చల్లా వెంకట్రామిరెడ్డి కాంపౌండ్ నే తన కేరాఫ్ అడ్రస్గా మార్చుకోవడం చర్చనీయాంశంగా మారింది.దాంతో తమ అవసరాల కోసం ఎమ్మెల్యేను కలవాల్సిన వారంతా రాష్ట్ర సరిహద్దు దాటి కర్నూలు పోవాల్సి వస్తుంది. కర్నూలులోని ఎమ్మెల్సి చల్లా వెంకట్రామి రెడ్డి నివాసంలో ఎమ్మెల్యే విజయుడి కోసం ప్రత్యేకంగా ఒక గదిని కేటాయించడంతో అలంపూర్ నియోజక వర్గం పాలన అంతా ఆ గది కేంద్రంగా కొనసాగుతోంది. ప్రభుత్వ పథకాలు తీసుకోవాలన్నా.., తమ బాధలు చెప్పుకోవాలన్నా, నియోజక వర్గం లోని ఆయా మండలాల నుంచి కర్నూలులోని చల్లా కాంపౌండ్ బాట పట్టాల్సివస్తుందని ప్రజలు వాపోతున్నారు.కర్నూలు పట్టణం నియోజక వర్గానికి సరిహద్దు ప్రాంతం అయినప్పటికీ వివిధ మండలాల నుంచి కర్నూలు వెళ్లడమనేది వ్యయ ప్రయాసలతో కూడిన అంశమే. నియోజక వర్గంలో క్యాంప్ ఆఫీస్ కేంద్రంగా పాలన ఉంటే అన్నింటికి సౌకర్యవంతంగా ఉంటుందని స్థానికులు అంటున్నారు. అదలా ఉంటే అలంపూర్ చౌరస్తాలో లక్షల వ్యయంతో నిర్మించిన క్యాంప్ ఆఫీస్ నుంచే మాజీ ఎమ్మెల్యే అబ్రహం కార్యకలాపాలు నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండే వారు . క్యాంప్ ఆఫీస్ కేంద్రంగా సిబ్బంది నియామకం చేపట్టి , వివిధ మండలాల నుంచే వచ్చే వారి నుంచి వినతులు , దరఖాస్తులు స్వీకరించి అక్కడి నుంచే ప్రభుత్వ పథకాల పంపిణీ చేపట్టే వారు.అయితే 2023 అసెంబ్లీ ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్యే అబ్రహంకు టికెట్ దక్కక పోవడంతో చల్లా ఆశీస్సులతో విజయుడు టికెట్ దక్కించుకుని గెలుపొందారు . అబ్రహంకు క్యాంప్ ఆఫీస్ కలిసి రాక పోవడం వల్లనే అలా జరిగిందని , అక్కడి నుంచి ఎమ్మెల్యే పాలన వ్యవహారాలు నడిపిస్తే తనకు కూడా భవిష్యత్ ఉండదనే సెంటిమెంట్ తో ఎమ్మెల్యే విజయుడు క్యాంప్ ఆఫీస్ వైపు కూడా తొంగి చూడటం లేదని గులాబీ శిబిరం లో చర్చ సాగుతుంది . అదేమి కాదు , అన్నీ తానై వ్యవహరించి టికెట్ ఇప్పించుకోని గెలిపించుకున్న ఎమ్మెల్సి చల్లా.. ఎమ్మెల్యే విజయుడు మరో పవర్ పాయింట్ లా తయారవుతారనే ముందు జాగ్రత్తతో ...తన పర్యవేక్షణ లో కార్యకలాపాలు కొనసాగేలా జాగ్రత్త పడ్డారని మరికొందరు చర్చించుకుంటున్నారు.ఇక ఇదే సమయంలో నియోజకవర్గం లో పాలన వ్యవహారాల్లో అన్ని కీలక నిర్ణయాలకు సంబంధించి ఎమ్మెల్సీ చల్లా గ్రీన్ సిగ్నల్ తరువాతే ఎమ్మెల్యే విజయుడు ఒకే చెప్తారు. త్వరలో వీరు గులాబీ గూటికి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ లో చేరాలని నిర్ణయించుకున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఎలాంటి రాజకీయ అనుభవం లేని విజయుడు.. భవిష్యత్ పై భరోసా లేకున్నా చల్లా వెంకట్రామిరెడ్డి నిర్ణయాన్ని కాదన లేకపోతున్నారంట.మొత్తం మీద గత పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో జనాలతో కళకళలాడిన అలంపూర్ క్యాంప్ ఆఫీస్ , ఇప్పుడు ఆఫీసుకు వచ్చే వారు లేక వెలవెలబోతోంది . లక్షల రూపాయల ప్రజా ధనం తో నిర్మించిన ఆ భవనాన్ని వినియోగంలోకి తేవాలని. భవనానికి ఏదైనా వాస్తు దోషం ఉంటే మరమ్మత్తులు చేయించుకుని.. ఎమ్మెల్యే నియోజక వర్గంలో ప్రజలకు అందుబాటులో ఉండాలని స్థానికులు కోరుతున్నారు. మరి ఎమ్మెల్యే రిమోట్ తన చేతిలో పెట్టుకున్న ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి దీనిపై ఎలా రియాక్ట్ అవుతారో? చూడాలి.

# మూవీభేరి




## లేడీ పోలీస్ పోరాటం

లక్ష్మీరాయ్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'ఝాన్సీ ఐపీఎస్'. గురుప్రసాద్ దర్శకుడు. కన్నడ, తమిళ భాషల్లో మంచి విజయాన్ని సాధించిన ఈ చిత్రాన్ని ఆర్‌కే ఫిలిమ్స్ పతాకంపై ప్రతాని రామకృష్ణ గౌడ్ తెలుగులో విడుదల చేస్తున్నారు. సోమవారం ట్రైలర్‌ను సీనియర్ నటుడు సుమన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. ఈ సినిమాలో లక్ష్మీరాయ్ ఫైట్స్‌తో అదరగొట్టిందని అన్నారు. ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ 'లక్ష్మీరాయ్ త్రిపాత్రాభినయం ప్రధానాకర్షణగా నిలుస్తుంది. సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై లేడీ ఐపీఎస్ ఆఫీసర్ చేసిన పోరాటం ఆకట్టుకుంటుంది. డ్రగ్స్ ముఠాలు, గ్రామాల్లో రౌడీల ఆగడాలకు అడ్డుకట్టవేసే పవర్‌ఫుల్ పోలీస్‌గా లక్ష్మీరాయ్ పాత్ర సాగుతుంది. నవంబర్ రెండోవారంలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం' అన్నారు.

## ధూం ధాం ప్రేమకథ..

చేతన్‌కృష్ణ, హెబ్బా పటేల్ జంటగా నటించిన లవ్ ఫ్యామిలీ యాక్షన్ ఎంటైర్టైనర్ 'ధూం ధాం'. సాయికిశోర్ మచ్చా దర్శకుడు. ఎం.ఎస్.రామ్‌కుమార్ నిర్మాత. నవంబర్ 8న సినిమా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో అగ్ర దర్శకుడు మారుతి మంగళవారం ఈ సినిమా టీజర్‌ని విడుదల చేసి, చిత్ర యూనిట్‌కి శుభాకాంక్షలు అందించారు. నాయకానాయికల ప్రేమకథను పరిచయం చేస్తూ టీజర్ మొదలైంది. కథానుగుణంగా ఈ సినిమా తండ్రీకొడుకుల ఎమోషనల్ బాండింగ్‌ని ఆవిష్కరించింది. హీరో చేతన్ కృష్ణ విలేజ్ యాక్షన్ సీన్స్, వెన్నెల కిశోర్ కామెడీ ట్రాక్.. ఇలా కమర్షియల్ ఎలిమెంట్స్‌తో ట్రైలర్ సాగింది. ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే: గోపీమోహన్, మాటలు: ప్రవీణ్‌వర్మ, కెమెరా: సిద్ధార్థ్ రామస్వామి, సంగీతం: గోపీసుందర్.






## 'ఆర్ఆర్ఆర్'కు మించి..

మహేష్‌బాబుతో తెరకెక్కించబోతున్న యాక్షన్ అడ్వెంచరస్ మూవీ గురించి దర్శకుడు రాజమౌళి ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. ఓ అంతర్జాతీయ ఈవెంట్‌కు హాజరైన ఆయన మాట్లాడుతూ..ఈ సినిమాలో 'ఆర్ఆర్ఆర్' కంటే ఎక్కువ జంతువులు ఉంటాయని అన్నారు. 'నాకు జంతువులంటే ఇష్టం. గతంలో నేను తీసిన చాలా చిత్రాల్లో జంతువులను ఉపయోగించాను. మహేష్‌బాబుతో తీయబోతున్న సినిమాలో మాత్రం ఎక్కువ జంతువులు కనిపిస్తాయి' అని రాజమౌళి తెలిపారు. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన ప్రీప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. జనవరిలో సెట్స్‌మీదకు వెళ్లనుందని సమాచారం. అమెజాన్ అడవుల నేపథ్యంలో హాలీవుడ్ స్థాయి ప్రమాణాలతో రాజమౌళి ఈ సినిమాకు సన్నాహాలు చేస్తున్నారు. ఇక విజువల్ ఎఫెక్ట్స్‌పరంగా అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించబోతున్నారు. ఇందుకోసం ప్రముఖ హాలీవుడ్ సంస్థ 'ఏ స్టూడియో'తో కలిసి పని చేయబోతున్నారు. ఈ చిత్రాన్ని రెండు భాగాలుగా తెరకెక్కించబోతున్నారని తెలిసింది. కథా విస్తృతి దృష్ట్యా రెండు పార్ట్‌లు అయితేనే సినిమాకు న్యాయం చేయగలమనే ఆలోచనలో రాజమౌళి ఉన్నారని చెబుతున్నారు. ఈ చిత్రానికి 'గరుడ' అనే టైటిల్‌ను పరిశీస్తున్నట్లుగా వార్తలొస్తున్నాయి. దుర్గా ఆర్ట్స్ పతాకంపై కె.ఎల్.నారాయణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

## కటౌట్ చూసి కొన్ని నమ్మేయాలి డ్యూడ్..

ప్రస్తుతం ఉన్న సక్సెస్‌ఫుల్ నటవారసులంతా 'తండ్రులకి తగ్గ తనయులు', 'అన్నలకు తగ్గ తమ్ముళ్లు', 'తాతలకు తగ్గ మనవళ్లు'. కానీ ప్రభాస్‌ను మాత్రం వీరితో మినహాయించాలి. ఎందుకంటే.. ప్రభాస్ 'తండ్రికి తగ్గ తనయుడు' కాదు. 'తండ్రిని మించిన తనయుడు'. ఈ మాటను నిర్మొహమాటంగా, నిర్భయంగా ఢంకా బజాయించి మరీ చెప్పేయొచ్చు. స్వతహాగానే ఆయన పెదనాన్న కృష్ణంరాజు ఛాతి కాస్త వెడల్పు. ప్రభాస్ పుణ్యమా అని.. గోరంత గర్వంతో.. కొండంత ఆనందంతో అది ఇంకాస్త వెడల్పయింది. జీవించి ఉన్నంతకాలం పెదనాన్నకు కావల్సినంత పుత్రోత్సాహాన్ని ఇచ్చేసిన తనయుడు ప్రభాస్. 2004 సంక్రాంతి గుర్తుందా? ప్రభాస్ మూడో సినిమా 'వర్షం'. కాసుల వర్షమే కురిపించేసింది. 'ఛత్రపతి'లో 'ఒక్క అడుగు' అని అడిగినందుకు అభిమానులు అడుగడుగునా గుండెలలో గుడులు కట్టేశారు. ఇక 'బాహుబలి' గురించి చెప్పేదేముంది.. ప్రపంచవ్యాప్తంగా పద్దెనిమిది వందల కోట్లు. 'సలార్' 600కోట్లు. రీసెంట్ హిట్ 'కల్కి 2898 ఏడీ' వెయ్యికోట్లు. ప్రస్తుతం ప్రభాస్ సినిమా హిట్ అయితే వెయ్యికోట్లు. ఫ్లాపైతే 200కోట్లు. అసలు 'ఈశ్వర్' టైమ్‌లో ఇంతటి వైభవం ఊహించామా!? పాన్ ఇండియా స్టార్‌డమ్‌ని ప్రపంచానికి పరిచయం చేయడమంటే సామాన్యమైన విషయమా!? .. కటౌట్‌ని చూసి కొన్ని కొన్ని నమ్మేయాలి.. తప్పదు. నేడు ప్రభాస్ పుట్టినరోజు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆయన అభిమానులకు ఇదే పెద్ద పండగ.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com